ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.08.2024 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకోసం ప్రారంభించిన మహాలక్ష్మి ఉచిత బస్ ప్రయాణం పథకం ద్వారా ఇప్పటివరకు 81 కోట్ల మంది మహిళలు లబ్ది పొందారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

2. హైడ్రా సంస్థ సినీ నటుడు నాగార్జునకు చెందిన N-కన్వెన్షన్ సెంటర్‌ను ఈ ఉదయం కూల్చివేసింది. ఇందుకు స్పందించిన నాగార్జున కూల్చివేత కోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ కు వ్యతిరేకమని పేర్కొన్నారు.

3. రాష్ట్రంలో ఇప్పటివరకు 4648 వరకు డెంగీ కేసులు బయట పడగా, జ్వరం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం కలగలేదని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ తెలియజేశారు.

4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ మనస్సులోని ఆలోచనలను దేశ, విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం113వ సంచిక. రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో, దూరదర్శన్ అన్ని కేంద్రాల ద్వారా ప్రసారమవుతుంది.

**ఆర్టీసి**

రాష్ట్ర ప్రభుత్వం  మహిళలకోసం డిసెంబర్ 6 2023 న ప్రారంభించిన మహాలక్ష్మి ఉచిత బస్ ప్రయాణం పథకం ద్వారా ఇప్పటివరకు 81 కోట్ల మంది మహిళలు లబ్ది పొందారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసి ఉద్యోగులకు ఈరోజు రాజధాని నగరం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసి కళాభవన్ లో ఈరోజు ప్రగతి చక్ర అవార్డులను మంత్రి ప్రదానం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్తమ ఉద్యోగులను పురస్కరించడం ద్వారా సంస్థలోని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉండగలదని చెప్పారు. ఆర్టీసి కొత్త బస్సులను కొనుగోలు చేసే ప్రయత్నాలలో ఉందన్న సంస్థలో మంత్రి3 వేల 35 పోస్టుల భర్తీ కి అంగీకారం తెలపడంతో ఆ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిజిఎస్ ఆర్ టిసి ఎండీ విసి సజ్జనార్ మాట్లాడుతూ.. ఒక్క రాఖీ పౌర్ణమి రోజునే రికార్డు సంఖ్యలో 63 లక్షల మంది ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించడంతో 32 కోట్ల రూపాయల ఆదాయం లభించిందని ఇది ఆర్టీసి కి నూతన రికార్డని చెప్పారు. విద్యుత్ ఘాతానికి బలైన వరంగల్ 2 డిపో డ్రైవర్ మల్లు సంపత్ కుటుంబ సభ్యులకు కోటి పదిహేను లక్షల రూపాయల విలువ చేసే ప్రమాద బీమా చెక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు.

**మిడ్ డే**

ఎన్ కన్వెన్షన్

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)నగరంలోని జుబ్లిహిల్స్ లో సినీ నటుడు నాగార్జునకు చెందిన N-కన్వెన్షన్ సెంటర్‌ను ఈ ఉదయం కూల్చివేసింది. స్థానిక పోలీసులు వెంట రాగా హైడ్రా అధికారులు కూల్చివేత జరిపారు. తుమ్మిడి చెరువుగా పిలవబడే నీటి వనరుపై చట్ట వ్యతిరేకంగా కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించారనే ఆరోపణల నడుమ ఈ కూల్చివేత జరిగింది. కాగా.. చట్టానికి వ్యతిరేకంగా జరిగిన ఈ కూల్చివేత తనని బాంధించిందని నటుడు నాగార్జున సోషల్ మీడియా ఎక్స్ పోస్ట్ ద్వారా వెల్లడిస్తూ కోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ కు ఇది వ్యతిరేకమని పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్ తన పట్టా భూమిలో నిర్మితమైందని నీటి ట్యాంక్ కు సంబంధించిన ఒక్క ఇంచ్ భూమిని కూడా తాము ఆక్రమించలేదని స్పష్టం చేసారు.

పిటిసి హైదరాబాద్

కిషన్ రెడ్డి

గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విమర్శించార. యన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత పై స్పందిస్తూ గత ప్రభుత్వంఅప్పుడు అనుమతులు ఎలా ఇచ్చిందని విద్యుత్ సదుపాయము, నీటి సదుపాయం ఎలా కల్పించారని ఏ చర్యలైనా చట్టమైనా అందరికీ సమానంగా వర్తింప చేయాలని కోరుతో గతంలో

అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్ డి పి

డెంగీ ఫీవర్

రాష్ట్రంలో ఇప్పటివరకు 4648 వరకు డెంగీ కేసులు బయట పడగా, జ్వరం వల్ల ప్రాణ నష్టం జరగలేదని ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ బి రవీందర్ నాయక్ తెలియజేశారు. ప్రజారోగ్య శాఖ మొత్తం 66 వేల 589 సాంపిళ్ళను పరీక్షించగా 7 శాతం పాజిటివ్ కేసులు బయటపడ్డాయని వెల్లడించారు. ఈ డేటా ఈ సంవత్సరం జనవరి 1 నుంచి ఆగస్టు 21 వరకు సంబంధించినది. కాగా.. పరీక్షల ద్వారా పది జిల్లాల్లో వ్యాధి రిస్క్ అత్యధికంగా ఉన్నట్లు తెలుస్తోందని నాయక్ అన్నారు. హైదరాబాద్ జిల్లా లో 1697 అత్యధికంగా కేసులు బయట పడ్డాయి. , సూర్యాపేట లో 416, మేడ్చల్ మల్కాజ్ గిరిలో 346, నల్గొండ 323, నిజామాబాద్ 243, రంగారెడ్డి జిల్లా 222, జగిత్యాల 147, సంగారెడ్డి 115, వరంగల్ జిల్లాలో 102 డెంగీ కేసులు బయటపడ్డాయి. కాగా. చికిన్ గున్యా పరీక్షలు చేపట్టిన 2వేల 36 సాంపిళ్ళలో ఐదు శాతం పాజిటివిటీ కనిపించిందనీ, 22.7 లక్షల సాంపిళ్ళను మలేరియా నిమిత్తం పరీక్షించగా కేవలం 0.01 శాతం పాజిటివిటి కనిపించిందని చెప్పారు.

(UHTC)

ఎయిమ్స్ అర్బన్ హెల్త్ & ట్రైనింగ్ సెంటర్ (UHTC) కొరకు శాశ్వత భవన నిర్మాణాన్ని చేపట్టడానికి హైదరాబాద్ లో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా రెండు ఎకరాల భూమిని ఎయిమ్స్, బీబీనగర్ కు కేటాయించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కోరారు. . తాత్కాలికంగా అందుబాటులో ఉన్న ఏదైనా ప్రభుత్వ భవనాన్ని కేటాయించి అర్బన్ హెల్త్ & ట్రైనింగ్ సెంటర్ సేవలను వెంటనే ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహకరించాలని కోరారు. ఈ కేంద్రం ద్వారా వైద్య విద్యార్థులకు అవసరమైన బోధన, శిక్షణ కార్యక్రమాలను, నగరంలో నివశిస్తున్న ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు.

డెస్క్

**కెటిఆర్**

మహిళలను కించపరిచేలా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఇటీవల చేసిన వ్యాఖ్యల పట్ల తెలంగాణ మహిళా కమీషన్ ఎదుట హాజరై విచారం వ్యక్తం చేసారని, క్షమాపణలు సైతం తెలిపారని కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద తెలియజేసారు. మహిళల మర్యాద హక్కులను కాపాడేందుకు కట్టుబడి ఉన్న కమిషన్, ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంపై కేటిఆర్ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలియడంతో ఆయనకు

సమన్లు జారీ చేసినట్లు చెప్పింది. ఆయన క్షమాపణలను తాము స్వీకరించామని, భవిష్యత్ లో ఇటువంటి వ్యాఖ్యలకు పూనుకోవద్దని సూచించామని శారద తెలియజేసారు.

**మిడ్ డే**

**PM-MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ మనస్సులోని ఆలోచనలను దేశ, విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం113వ సంచిక. రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో, దూరదర్శన్ అన్ని కేంద్రాల ద్వారా ప్రసారమవుతుంది. నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి పదవిని అదిష్టించిన తర్వాత వరుసగా మూడోసారి ఈ కార్యక్రమం ద్వారా ప్రసంగించనున్నారు. ప్రధానమంత్రి హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే, తిరిగి అదే రోజు రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం వినవచ్చు.

NSD

కమీషనర్

సెప్టెంబర్ 7 నుంచి 17 వరకు నగరంలో జరగబోయే గణేష్ ఉత్సవాలకు సంబంధించి హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి ఈరోజు అంతర్ విభాగ సహకార సమావేశాన్ని నిర్వహించారు. వేడుకలు సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి, మూడు పోలీస్ కమిషనరేట్ల కు చెందిన పోలీస్ అధికారుల, వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

గణేష్ ఉత్సవాల ఊరేగింపులో ఉపయోగించే రహదారుల్లో గతుకులు, గుంటలు, కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాల లేమి, నిమజ్జనం రోజున  మండపాల నిర్వాహకులకు అందుబాటులో వాహనాలు, ఆహార నీటి సదుపాయాల గురించి తమకు గల సందేహాలను, అవసరాలను నిర్వహాకులు విన్నవించారు.      పిఎస్

**గణేష్**

**రానున్న** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హిత పద్ధతులను ప్రోత్సహించే నిమిత్తం హైదరాబాద్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ జీహెచ్ఎంసీ మూడు లక్షల పదివేల మట్టి వినాయక విగ్రహాలను పౌరులకు ఉచితంగా అందించనుంది. అదే విధంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు టీజి పిసిడి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లక్ష మట్టి విగ్రహాలను  తెలంగాణ 32 జిల్లాల్లో 64 వేల వినాయకుడి ప్రతిమలను అందించనుంది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో 8 ఇంచుల ఎత్తున్న లక్ష గణనాధుని విగ్రహాలను భక్తులకు అందించాలని హైదరాబాద్ మెట్రో పాలిటన్ అభివృద్ధి సంస్థ హెచ్ఎండిఏ తలపెట్టింది.

**పిఎస్**

**వెదర్**

రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవవచ్చని వాతావరణ శాఖ తెలియజేసింది. ఆదిలాబాద్, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల్,

ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్ నగర్ , వనపర్తి , నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షం కురవవచ్చన్న నివేదిక తెలిపింది. , ఆదిలాబాద్ కోమరంభీం ఆసిఫాబాద్ , నిర్మల్, మంచిర్యాల్, నిజామాబాద్ , జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జైశంఖర్ భూపాల పల్లి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ , కామారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తిలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. గత 24 గంటల్లో నిర్మల్, కోమరం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్, జగిత్యాల్ జిల్లాల్లో కొన్ని చోట్ల పెద్దపెట్టున వాన కురిసింది.

**పిఎస్**

**ఎఫ్ఐఆర్**

భారత రాష్ట్ర సమితి నేత జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘట్కేసర్ లో అక్రమ కళాశాల భవనాల నిర్మాణానికి పాల్పడ్డారని తెలియడంతో పోచారం ఐటి కారిడార్ పోలీసులు ఆయనకు వ్యతిరేకంగా ఎఫ్ ఐ ఆర్ దాఖలు చేసారు. ఘట్కేసర్ నీటి పారుదల విభాగానికి చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ పరమేశ్ నుంచి అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యను చేపట్టారు. ఘట్కేసర్ మండలం వెంకటాపుర్ గ్రామం నాదం చెరువు ప్రాంతంలో ఈ అక్రమ నిర్మాణం జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**డెస్క్**

పద్మశ్రీ అవార్డు

పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ గడ్డం సమ్మయ్య సమాచార శాఖ కు అందించిన సేవలు అమూల్యమైనవని జనగామ జిల్లా పౌరసంబంధాల అధికారి కలవల శ్రీనివాసరావు అన్నారు. ఈ రోజు జిల్లా అధికారుల భవన సముదాయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య దంపతులకు స్వాగతం పలికి , శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రవాణా సౌకర్యాలు సరిగాలేని రోజుల్లోనే మారుమూల ప్రాంతాల్లో తమ చిందు యక్షగానం కళారూపాలతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్లడం, అర్ధమయ్యే రీతిలో వివరించడం, అవగాహన కల్పించి చైతన్య వంతులను చేయడంలో సమ్మయ్య పాత్ర ఎన్నదగినదని వారికి అవార్డ్ ఇవ్వడం శాఖకు గుర్తింపు ను ఇచినట్లు అయిందని శ్రీనివాసరావు అన్నారు.

పిటిసి జనగాం

**సింధియా**

**పౌరులకు** ఉత్తమ నాణ్యతతో కూడిన టెలికాం సేవలు అందించేందుకు టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. ఇటీవల ఏర్పాటైన స్టేక్ హోల్డర్స్ అడ్వైజరీ కమిటీ రెండవ సమావేశాన్ని సింధియా నిన్న న్యూ ఢిల్లీలో నిర్వహించారు.

టెలికాం రంగ భాగస్వామ్యులందరూ ఆ రంగంలో సమ్మిళిత సహకార స్ఫూర్తితో విధాన నిర్ణయంలో భాగమయ్యేలా ప్రేరణ కలిగించడం, దేశంలో టెలికాం రంగ విస్తరణ అందుకు అవసరమైన చర్యలను చర్చించడం ఈ సమావేశం ముఖ్యోద్దేశమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న సేవల నాణ్యతను సమీక్షించారు. భారత్ సిక్స్ జి విజన్ సేవలకు అవసరమైన పరిశోధన, టెలికాం రంగం ప్రపంచంలోనే అత్యుత్తమ స్థాయికి చేరుకునేందుకు అవసరమైన విధానాల గురించి సింధియా చర్చించారు.

ఎస్ఎస్డి

**<u>COMMISSIONER</u>**: Hyderabad City Police Commissioner Sreenivasa Reddy today held an inter-departmental coordination meeting with representatives from the Bhagyanagar Ganesh Utsav Samithi, Khairatabad Ganesh Utsav Samithi, police officers from the Tri-Commissionerate, and officials from various government departments for smooth celebration of the Ganesh Festival to be held from September 7 to 17. During the meeting, representatives from the Bhagyanagar and Khairatabad Ganesh Utsav Samithis raised several concerns related to festival, including potholes on procession route, adequate lighting at specific locations, availability of vehicles for mandapam organizers and arrangements for food and water during the immersion day. In response, authorities assured proper arrangements as raised by committee and necessary resources would be allocated. The Commissioner of Police emphasized the importance of complying with court orders. PN

**N-CONVENTION**: The Hyderabad Disaster Management and Asset Protection Agency (HYDRAA) officials carried out the demolition of the N Convention Centre, a property owned by renowned Tollywood actor Nagarjuna, at Jubilee Hills in Hyderabad this morning, Officials from the HYDRAA, accompanied by local police, demolished the N Convention. The demolition follows allegations that the convention centre was illegally constructed by encroaching upon Tammidi Cheruvu, a local water body. Responding over demolition of Convention Centre, Actor Nagarjuna in an 'X'post said he was pained by unlawful manner of demolition carried out contrary to existing stay orders by court. Actor Nagarjuna clarified that the land on which the N Convention Centre stands is a 'Patta land' and not even an inch of tank plan is encroached. PTC HYD/PN

**PM-MANN KI BAAT**: Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM tomorrow. It will be the 113th episode of the monthly radio programme. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast. The Mann Ki Baat Telugu version will be broadcast at 8 pm. NSD

**WEATHER**: Heavy rain is likely to occur at isolated places in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Suryapet, Mahabubnagar, Wanaparthy, Narayanpet, and Jogulamba Gadwal districts of Telangana during the next 24 hours. The Meteorological Centre said in its daily weather report that the same situation is likely to prevail in Adilabad, KomaramBheem Asifabad,

Mancherial, Nirmal, Nizamabad, Jagital, Rajanna Sirsilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, and Mahabubnagar districts tomorrow. The southwest monsoon has been normal over Telangana. Heavy rainfall occurred at isolated places in Nirmal, Kumaram Bheem, Nizamabad, and Jagtial districts in the last 24 hours, the report added. PN--10

**KTR**: Telangana Women's Commission Chairperson Nerella Sharada today said that Bharat Rashtra Samithi (BRS) Working President K T Rama Rao expressed regret and apologized for his comments on women. In a statement, Nerella Sharada said that the Telangana Women's Commission, in its commitment to safeguarding the dignity and rights of women, had issued summons to KTR in response to derogatory comments made about women travelling in RTC buses. During the proceedings, He expressed regret and formally apologized for the comments The Commission, while accepting his apology, issued clear instructions to Taraka Rama Rao to refrain from making any such remarks in the future. MID DAY--9

**SCINDIA**: Union Communication Minister Jyotiraditya Scindia has asked telecom service providers to take all necessary measures to ensure that citizens get good-quality telecom services. Scindia held the second meeting with the recently constituted Stakeholders Advisory Committee on Telecom Service Providers in New Delhi yesterday. The primary focus of the initiative was to engage stakeholders to expand and shape the future of India's telecommunications ecosystem and foster inclusive and collaborative policy decision-making. Scindia discussed issues about the

quality of services and India's 6G vision of promoting research and development to take the sector to new heights of development. NSD-9

-

-

**GANESH**: The Greater Hyderabad Municipal Corporation (GHMC) is all set to distribute 3.10 lakh clay Ganesh idols free of cost to citizens, to promote eco-friendly practices during the upcoming Ganesh Chaturthi festival. The Telangana Pollution Control Board (TGPCB) will contribute by distributing 1 lakh clay idols within Greater Hyderabad and 64,000 idols across 32 districts in Telangana. Additionally, the Hyderabad Metropolitan Development Authority (HMDA) plans to distribute over 1 lakh eight-inch clay idols at various locations throughout the city. PN---7

**FIR**: Pocharam IT corridor police lodged an FIR against Bharat Rashtra Samithi (BRS) leader and Jangaon MLA Palla Rajeshwar Reddy today alleging illegal construction of college buildings. The case was filed following a complaint by A Paramesh, an assistant executive engineer of the irrigation department in Ghatkesar. The complaint alleges Reddy was involved in the illegal construction of college buildings within the buffer zone of Nadam Cheruvu in Venkatapur Village in Ghatkesar Mandal. DESK--6

**RTC**: State Transport Minister Ponnam Prabhakar announced that 81 crore women have benefited from the Mahalakshmi free bus scheme since its launch on December 9 last year. Speaking at the Pragati Chakra Awards ceremony for outstanding employees held at RTC Kala Bhavan, Bagh Lingampalli in Hyderabad today, Prabhakar said acknowledging and

encouraging the best employees enhances the internal capabilities of the organization, inspiring others to improve their performance. He said RTC plans to purchase new buses. He also said government has already approved the replacement of 3,035 posts, with the recruitment process currently underway. TGSRTC MD VC Sajjanar said the organization transported a record 63 lakh passengers on Rakhi Purnima, generating an income of 32 crore rupees in a single day, setting a new record for RTC. On the occasion, Minister Ponnam Prabhakar handed over an accident insurance check worth 1.15 crore rupees to the family members of driver Mulhu Sampath from Warangal-2 Depot, who died due to electrocution. MID DAY---19

**GOYAL**: Union Commerce and Industry Minister Piyush Goyal today said that MSMEs contribute to nation-building by providing vital supply chains to large industries and employment to millions of people. Addressing the 10th India International MSME Startup Expo and Summit in New Delhi, Goyal said that MSMEs serve as both suppliers and customers for large industries and enterprises, whose entire ecosystem consists of thousands of MSMEs. He pointed out that MSMEs play an important role in tourism and infrastructure development in the country and have a significant share in India's exports. NSD--8

**HEADLINES**

1. The Hyderabad Disaster Management and Asset Protection Agency (HYDRAA) officials demolish N Convention Centre, a property owned by renowned Tollywood actor Nagarjuna, this morning,

2. State Transport Minister Ponnam Prabhakar says 81 crore women have benefited from the Mahalakshmi free bus scheme since its launch on December 9 last year.

3. Union Commerce Minister Piyush Goyal says MSMEs contribute to nation-building providing vital supply chains to large industries and employment.

4. Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM tomorrow.

**ORDER-** N CONVENTION – RTC – GOYAL – SCINDIA – KTR **---BREAK---** FIR –
– PM MANN KI BAAT – GANESH-COMMISSIONER- WEATHER -
- OTHER ITEMS IF ANY….